



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 29 డిసెంబర్ 2025 పేజీలు 11



శ్రీరక్షా 5 అంతస్తుల అపార్ట్‌మెంట్

## అక్రమ 'శ్రీరక్షా'పై
# మున్సిపల్ మౌనం..!

- ★ అనుమతులు ఎవరివి..? బాధ్యత ఎవరిది..!
- ★ శ్రీరక్షా అక్రమాలు ఆధారాలతో బయటపెట్టిన 'సూర్య'
- ★ అక్రమ అపార్ట్‌మెంట్‌పై మున్సిపల్ అధికారులు మౌనం ఎందుకు..?
- ★ సూర్య వరుస కథనాలతో 60 ఫీట్ల రోడ్డు కబ్జా వ్యవహారం బట్టబయలు..!
- ★ ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందిస్తారా.. మౌనం వహిస్తారా..?

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 'శ్రీ రక్ష సిటీ స్క్వేర్' అపార్ట్మెంట్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘనలు ఒకటొకటిగా వెలుగుచూస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు మాత్రం మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. శ్రీరక్షా అపార్ట్‌మెంట్ అక్రమాలు సూర్య పత్రిక వరుస కథనాలతో బట్టబయలు చేసింది. గ్రౌండ్ రియాలిటీ చూస్తే ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమైనట్లు సూర్య ఆధారాలతో సహ బయటపెట్టింది. అంతేకాకుండా ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణదారుల నిర్వహకంపై చుట్టుపక్కల ప్రజలు కూడా మండిపడుతున్నారు. ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం మూలానా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని పలు సార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి వారు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపన పోలేదని మండిపడుతున్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా కనీస జాగ్రత్తలు పాటించకపోవడం విడ్డూరం.

60 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి నిర్మాణం, సెట్‌బ్యాక్ పాటించకపోవడం వంటి లోపాలపై ఆధారాలతో సహ ప్రచురితం చేసినప్పటికి ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు లేకపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం ఐదు అంతస్తుల అపార్ట్మెంట్‌కు కనీస ఫైర్ సేఫ్టీ, వర్షపు నీటి మళ్లింపు ఏర్పాట్లు తప్పనిసరి. అయితే గ్రౌండ్ రియాలిటీ చూస్తే ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమైనట్లు స్పష్టంగా తెలుస్తుంది. గతంలో వర్షం కురిస్తే మట్టి రోడ్డు దుస్థితి, నీరు నిలిచిపోవడంతో అక్కడి కాలనీ

మిగతా 2లో



60 ఫీట్ల రోడ్డుపై నిర్మాణాలు

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి సర్పంచ్‌ల సేవలు పునాది కావాలి

- ★ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలి
- ★ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః** తాండూరు నియోజక వర్గంలో వికారాబాద్ జిల్లాలోని అత్యధికంగా ఏకగ్రీవమైన గ్రామ పంచాయితీలు 25 నియోజకవర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో అత్యధికంగా స్థానాలు సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందడం కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభసూచికం అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ,అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలి అన్నారు. ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూఅధైర్యపడవద్దని వారందరూ సమయాభావంతో ఉండి గ్రామాల్లో మరింత సేవ చేయాలని,పార్టీ అవకాశం కాలిపిస్తుందని భరోసా ఇచ్చారు. తాండూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. జిల్లాలోనే అత్యధికంగా తాండూర్ నుంచి 25 స్థానలు ఏకగ్రీవం అవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. గ్రామ సర్పంచ్ గా మీ వీధులు,భాధ్యతలు ప్రతి సర్పంచ్ తప్పకుండ తేలుసుకోవాలి

మిగతా 2లో

# ప్రజలు అప్పగించిన బాధ్యతను పాదర్శకంగా నిర్వహించాలి

- ★ రానున్న ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- ★ ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సన్మాన సభలో జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**రంగారెడ్డి/శంషాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్28) :** పజలు అప్పగించిన బాధ్యతను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను వారి నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇంచార్జీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శంషాబాద్‌లో నిర్వహించి సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కొత్త సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భఃగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్వయం ప్రతిపత్తికి పెద్దపీట వేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా

మిగతా 2లో

## నాలుగు షాపుల రూటు
# సప'రేటు'..!

- ★ ఎమ్మార్పి కంటే మద్యం తక్కువ దర
- ★ అక్రమ వాణిజ్య పద్ధతిలో విక్రయాలు
- ★ అసలా..నకిలీనా అనే అనుమానాలు
- ★ ఉన్నతాధికారులకు బాధితుల ఫిర్యాదు..?



**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 28):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో మద్యం దుకాణాలు కొన్ని నిబందనలకు విరుద్దంగా నడుపుతున్నారు. ఎమ్మార్పి కంటే తక్కువ ధరకు మద్యం విక్రయిస్తూ దురుద్దేశ్యంతో కార్టలైజేషన్ కొనసాగిస్తున్నా ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ఆరోపణలు వెల్లడవుతున్నాయి. షాద్‌నగర్ పట్టణంలో

మిగతా 2లో

# అక్రమ 'శ్రీరక్షా'పై మున్సిపల్ మౌనం..!

మొదటిపేజీ తరువాయి...

ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలా సరైన నియమ నిబంధనలు పాటించకుండా సంపాదనే ధ్యేయంగా ఇష్టానుసారంగా నిర్మాణాలు జరిపితే భవిష్యత్తులో అక్కడి నివాసితుల భద్రతపై తీవ్ర ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంత స్పష్టంగా ఉల్లంఘనలు కనిపిస్తున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు ఇచ్చిన దశలో తనిఖీలు జరిగాయా..? లేక నిర్మాణ దారుల ఒత్తిళ్లకు అధికారులు లోబడ్డారా...? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోకపోతే రేపు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కనీస నిబందనలు పాటించకుండా అక్రమంగా నిర్మాణం జరిపి ప్లాట్‌లను విక్రయించి ఇక్కడి నుండి వెళ్లే వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకపోయినప్పటికి మున్ముందు అక్కడి ప్రాంతంలో నివసించే స్థానికులు ఇబ్బందులు మాత్రం తప్పదని పలువురు పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ముప్పు తెచ్చే నిర్మాణాల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి సర్పంచ్‌ల సేవలు పునాది కావాలి

మొదటిపేజీ తరువాయి...



అన్నాను. గత ప్రభుత్వంలో సర్పంచ్లు చేసిన పనులకు బిల్లులు రాలేదు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పాలనకుంటూ పడట్టం వాస్తవం.గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు నిధుల విడుదల చేయబోతుంది ఉన్నారు సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశల వారిగా అమలు చేసేట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు సర్పంచ్ గా మీపనితనం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాది కావాలి తెలిపారు మన జిల్లాకే చెందిన కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తానని గ్రామ సర్పంచులుగా మీ విధులు నిర్వహించాలని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు.

### నాలుగు షాపుల రూటు

# సప'రేటు'..!

మొదటిపేజీ తరువాయి...

నిత్యం భారీగా మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. నిబందనలకు విరుద్ధంగా ఇక్కడి మద్యం వ్యాపారులు కొందరు స్వంత నియమాలు పెట్టుకుని మద్యం విక్రయాలు జరుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆబ్కారీ శాఖ అధికారి ఒకరు వారికి అండదండలు అందిస్తూ మిగతా వ్యాపారులకు హుకుంలు జారీ చేస్తుండటంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతుంది. షాద్‌నగర్ పట్టణంలో మొత్తం 14 మద్యం దుకాణాలున్నాయి. కాగా ఇందులో నాలుగు మద్యం దుకాణ వ్యాపారులు తమ పలుకుబడిని ఉపయోగించి అధికారులను మచ్చిక చేసుకుని స్వంత దందా నడిపిస్తున్నట్లు భహిరంగంగానే విమర్శలున్నాయి. ఎమ్మార్పి ధర కంటే మద్యాన్ని ఈ నాలుగు దుకాణాల్లో తక్కువ ధరకు విక్రయిస్తూ మిగతా 10 మద్యం దుకాణదారులకు ఇబ్బంది కలిగేలా కార్టలైజేషన్ చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు నోరుమెదపడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. కార్టలైజేషన్ పద్ధతి నిబందనలకు పూర్తిగా విరుద్ధమని తెలిసినా అధికారి అండతో ఇలా విచ్చల విడిగా అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపార ప్రయోజనాలకు విరుద్ధంగా ఇతర మద్యం విక్రయదారులకు నష్టం కలిగించే విదంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతికి శ్రీకారం చుట్టేందుకు ఇక్కడి అధికారి ఒకరు వారికి సహకరిస్తున్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెల్లాయి. నిబందనలు ఉల్లంగించి ఎమ్మార్పి ధరకన్నా తక్కువకు మద్యం అమ్మడం అన్యమైన వాణిజ్య పద్ధతి అవుతుంది. ఇందుకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టం ద్వారా కోర్టు వారికి ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్ష రూపాయల పైగా జరిమానా విదించే అవ కాశం లేకపోలేదు.

**అసలేనా... కల్తీనా...?**

షాద్‌నగర్‌లో ఎమ్మార్పి కంటే తక్కువ ధరకు మద్యం అమ్మకాలపై పట్టణ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి టెండర్లు వేసిన వ్యాపారులు నేడు ఆ దుకాణాలలో తక్కువ ధరకే మద్యం విక్రయించడం ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. హై బ్రాండ్ లిక్కర్ ఫుల్ బాటల్‌పై సుమారుగా రూ.200 త గ్గించి ఇవ్వడం, చిన్న బ్రాండ్ లిక్కర్‌లు కూడా ఎమ్మార్పి కంటే 20 రూపాయలు తక్కువకు అమ్మడం చూస్తుంటే ఎక్కడో తేడా ఉందని స్థానికులు గుసగుసలాడుతున్నారు. అసలు ఈ నాలుగు మద్యం దుకాణాల్లో విక్రయాలు చేస్తున్నది అసలైన మద్యమా, కల్తీ మద్యమా అని పలువురు చర్చించుకుంటున్నారు. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన వారు ఎవరైనా లాభాలే ఆశిస్తారు కాని నష్టం రావాలని ఎవరూ అనుకోరు, పోనీ సమాజ సేవ చేస్తున్నారా అంటే అలాంటి భావాలున్న వారు ఈ వ్యాపారాన్ని ఎన్నుకోరు ఈ నేపథ్యంలో షాద్‌నగర్ పట్టణంలోని ఆ నాలుగు మద్యం దుకాణాల్లో విక్రయించేది నకిలీ మద్యమా అసలైన మద్యమా అనే అనుమానాలు రేగుతున్నాయి. విమర్శలను తిప్పికొడుతూ కార్టలైజేషన్‌కు విరుద్ధంగా అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి మరి.

# ప్రజలు అప్పగించిన బాధ్యతను పాదర్శకంగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి...






అమలు చేయడంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజలతో మమేకమై గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధులతో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, గ్రామాభివృద్ధి దిశంగా అందరూ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. రానున్న ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. గ్రామాల్లో సర్పంచ్‌లు వచ్చే రెండు నెలల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతందన్నారు. సర్పంచ్‌గా మంచిపేరు సంపాదించుకోవాలని, మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలని సూచించారు. మీ వెనకాల ప్రభుత్వం ఉందని, ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రకాశ్‌గౌడ్, రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు బొర్ర జ్ఞానేశ్వర్ ముదరాజ్, మల్‌రెడ్డి రాంరెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బొంతు రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి, రాష్ట్ర స్పోక్ పర్సన్ గౌరీ సతీష్‌కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్‌పల్లి నరేందర్, ఐఎన్‌టీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొత్త సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సన్మాన సభలో జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబుకు సన్మానం చేస్తున్న రేగడి గణపురం సర్పంచ్ మాదవి రాంరెడ్డి, ఉప సర్పంచ్ మహేశ్వరిరాములు, వార్డుసభ్యులు పాండు, నాయకులు కుర్వ లింగం, రాంచేంద్రయ్య, నర్సింహా తదితరులు



చేవెళ్ల మండలం అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామినీ సన్మానిస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు

## మూడు చింతలపల్లిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

★ జెండా ఆవిష్కరించిన ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్, పార్టీ అధ్యక్షుడు వెంకటేష్





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,.. అనేకమంది మహనీయుల త్యాగాలు, సంకల్పాలతో ఆవిర్భవించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి ఆధునిక భారత నిర్మాణం వరకు కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అనంతరం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను నాయకులు పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వంగా లక్ష్మారెడ్డి, బండి జగన్నాథం, గుర్రం బస్వారెడ్డి, ఇర్రి రవీందర్ రెడ్డి, జెర్రి పోతుల నర్సిములు, ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బాలకృష్ణ, రామిడి శశిధర్ రెడ్డి, ఉద్దె మల్రి, అలాగే అలియాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా విజయవంతం చేశారు.

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు సాయి సుదీష్ణ శెట్టి ఎంపిక

శెట్టిని అభినందించిన బియ్యని దంపతులు



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః తాండూరు పట్టణానికి చెందిన యువ క్రికెటర్ సాయి సుదీష్ణ శెట్టి జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యారు ఈ సందర్భంగా ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బీ ఓ ఎల్ ప్యాక్టరీ యజమానులైన బియ్యని శ్రీనివాస్ రెడ్డి, ఆయన సతీమణి ఐన శ్రీమతి సరళ శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కఠినసాధన, క్రమ శిక్షణ తో సాధించిన ఈ విజయాలు మున్ముందు ఉన్నత శిఖ రా లకు ఎదుగాలి అని పేర్కొన్నారు మరిన్ని విజయాలు సాధించి తాండూరు ప్రాంతానికి మంచి పేరు తేవాలి అని బియ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు నర్సి రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యతను చాటాలి

★ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న





మేడిపల్లి ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః మున్నూర్ కాపులు ఐక్యంగా ఉండి రాజకీయాలలో రాణించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.ఆదివారం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలోని శంకర్ నగర్ లో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బల్లెపు చంద్రశేఖర్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ - నల్లగొండ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూర్ కాపు సంఘం కోసం సంఘం సభ్యులు పనిచేయాలని అదేవిధంగా రాజకీయాలలో రాణించి చట్ట సభలలో ప్రజాప్రతినిధులుగా అదిక సంఖ్య ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యవర్గంలోకి ఎన్నుకోబడిన పోతంశెట్టి భరత్ కుమార్ పటేల్ ను తీన్మార్ మల్లన్న సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆకుల శ్రవణ్ కుమార్ పటేల్,సలహాదారులు ఆకుల మధుకర్ పటేల్, పాశం సత్తయ్య పటేల్,వీరమల్ల జగన్నాథం పటేల్, జాయింట్ సెక్రటరీ వాడపల్లి నరేష్ పటేల్,పాశం రాజు పటేల్,మన్నే సోమయ్య, శ్రీ వీరాంజనేయ దేవస్థానం ధర్మకర్త సింగం లక్ష్మణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిపిఎల్ క్రికెట్ టోర్నీ

★ఫైనల్ విజేత టీంకు రూ. 20వేల నగదు పురస్కారాన్ని అందజేసిన డాక్టర్ భద్రారెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః ఘట్‌కేసర్ లోని గురుకుల్ మైదానంలో గత మూడు రోజులుగా మల్లారెడ్డి సేవా ట్రస్టు సౌజన్యంతో జిపిఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ముగింపు వేడుకలకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించి, ఫైనల్ లో ప్రథమ, ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచిన టీమ్ కు ట్రోఫీ- నగదు పురస్కారం ను అందజేశారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమేనని, అందరు క్రీడాస్ఫూర్తితో ముందుకు వెళ్లాలని భద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఘట్‌కేసర్ మండల మాజీ ఎంపీపీ బండారు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు అంజి గౌడ్, బేతాళ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

★ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన తుంకి రమేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. 1885లో ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద జాతీయ పార్టీగా ఎదిగి ఎందరో మహానుభావులను, ప్రధానమంత్రులను, నాయకులను దేశానికి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి ఆధునిక భారత నిర్మాణం వరకు కీలక పాత్ర పోషించిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిందని పేర్కొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర కీలకమని వారు తెలిపారు.దేశ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, రాబోయే రోజుల్లోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రేణులు ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ కంతం కృష్ణారెడ్డి, నాయకులు బండి శ్రీకర్ రెడ్డి, ముద్దం సుధాకర్ రెడ్డి, చాట్లపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా విజయవంతం చేశారు.

## ఘనంగా బొంపల్లి లో 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. అదేవీదంగా తెలంగాణఎ ఐ సి సి అధ్యక్షుడు మహేష్ గౌడ్,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపు మేరకు.. కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరు లేకుండా యం. జి. ఎన్.ఆర్. జి.ఎస్ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా గాంధి చిత్ర పాటలతో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది..పేద మధ్యతరగతి వారికి అన్నము పెట్టె పథకాన్ని రద్దు చేసే ఆలోచన ను,బడ్జెట్ లో నిధుల కోత.. పేరు మార్పును తక్షణమే విరమిపచేయలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ లో శనివారం స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్-2026 ను ఆవిష్కరించారు. రజక సంఘం భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పొట్ల చెరువు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి పొట్ల చెరువు శరత్ సభ్యులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 28):

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 28) ః గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు జరిగింది. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అపస్మాకర స్థితిలో పడి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శిరీష, సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతి చెందినట్లు అనుమానం రావడంతో ప్రభుత్వ ఆసుప్రతికి తరలించి పరీక్షలు నిర్వహించగా మృతి చెందినట్లు వైద్యుడు నిర్ధారించారు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. మృతిని ఒంటిపై నీలిరంగు షర్టు, ఖాకీ రంగు ఫ్యాంట్, 5.9 అడుగుల ఎత్తు ఉంటాడు. సమాచారం తెలిసినట్లయితే 7901099443, 8712554143లకు సంప్రదించాలని తెలిపారు.

## కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతికి ఎమ్మెల్యే కసిరెడ్డి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): ఈనెల 17న నిర్వహించిన గ్రామపంచాయతి ఎన్నికల్లో కడ్తాల్ సర్పంచ్‌గా గెలుపొందిన రాయికంటి బిక్షపతిని ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సత్కరించి అభినందించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు శంషాబాద్‌లో జరిగిన జిల్లాలోని సర్పంచులకు సన్మాన కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ బిక్షపతిని ఎమ్మెల్యే కసిరెడ్డి సత్కరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు వివరించారు.

# చెట్టు లెక్కగలవా.. ఓ గౌడా గీత గీయగలవా...!

- ట్యాపర్‌లు ఎవరు...ట్యాంపర్‌లు ఎవరు ?
- ఈతచెట్ల గీత రాకున్నా కార్మికులుగా అవతారం
- అధికారుల చేతివాటం – అంతా ఆగమ్యగోచరం
- షాద్‌నగర్‌లో ఇష్టారాజ్యంగా గీతకార్మికుల గుర్తింపు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 28):

కుల వృత్తులలో కూడా పలుకుబడి ఉన్నవారిదే పైచేయిగా మారుతుంది. అధికారులతో కుమ్మక్కై వారు ఏది అనుకుంటే అది చేసుకుంటూ పోతున్నారు. కుల వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే నిజమైన గీతకార్మికులు తమ పని తాము చేసుకుంటూ పోతుండగా అసలు ఈతచెట్ల గీత పట్ల ఏమాత్రం అవగాహన లేనివారు కల్లుగీత కార్మికుల అవతారం ఎత్తుతున్నారు. ఇందుకు ఆబ్కారి శాఖ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ కొందరికి జీహుజూర్ అంటుండటంతో అనర్హులు కూడా గీతకార్మికులుగా గుర్తింపు పొందుతున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో వెలుగు చూస్తున్న పలు సంఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ప్రభుత్వం ద్వారా కల్లుగీత కార్మికులుగా గుర్తింపు పొందాలంటే పలు నియమ నిబంధనలను ఉన్నాయి. నిబంధనలకు లోబడి అన్ని అర్హతలు ఉన్న వారు ఈత చెట్ల నుండి కల్లును గీయడానికి అనుమతి ఉంటుంది. ఎవరు పడితే వారు ఈత చెట్లను గీసి కల్లు తీసే అవకాశం లేకుండా కేవలం గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే ఈ పని చేసుకునేలా నిబంధనలున్నాయి. అయితే గౌడ సామాజిక వర్గంలో కూడా నిరుపేదలున్నారు. వంశపారపర్యంగా గీత నేర్చుకున్న కార్మికులు ఈతచెట్లను గీసి కల్లు తీస్తూ జీవనం సాగిస్తుండగా , కనీసం చెట్లు ఎక్కడం, చెట్ల గీతగీయడం రాని వారు కూడా అధికారుల పుణ్యమా అని గీతకార్మికులుగా గుర్తింపు పొందుతున్నారనే విమర్శలు షాద్‌నగర్ ప్రాంతంలో జోరుగా వినిపిస్తున్నాయి.

**సొసైటీలలో నకిలీ గీతకార్మికులు...**

గ్రామాలలో గాని పట్టణాలలో గాని గౌడ సామాజిక వర్గానికి చెందిన వారంతా ఒక సమూహంగా ఏర్పడి సహజంగా ఈత చెట్ల నుండి కల్లు సేకరించి విక్రయించేందుకు ప్రభుత్వం ఆబ్కారి శాఖ ద్వారా వారిని సొసైటీ గా గుర్తించి లైసెన్సులు మంజూరు చేస్తుంది. ఇందులో అక్కడి జనాభా ఆదారంగా ఈతచెట్ల సంఖ్యను బట్టి గీతకార్మికులు సభ్యులుగా ఉండాలి. అలా గుర్తింపు పొందిన గీతకార్మికులు సేకరించిన కల్లును విక్రయాలు చేసే అనుమతి సొసైటీలకు ప్రభుత్వం ఇస్తుంది. అదే విదంగా సొసైటీలు లేని గ్రామాలలో వ్యక్తి గతంగా ఈత చెట్ల నుండి కల్లు గీత గీసి సేకరించేందుకు టీఎఫ్టీల రూపంలో లైసెన్సులు మంజూరు చేస్తారు. ఇదిలా ఉండగా షాద్‌నగర్ పట్టణంలో ఉన్న సొసైటీతో పాటుగా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అర్హత లేనివారిని గీతకార్మికులుగా గుర్తింపు ఇవ్వడాన్ని అదే సామాజిక వర్గానికి చెందిన వారు వ్యతిరేఖిస్తున్నారు. షాద్‌నగర్ పట్టణంలో ఉన్న కల్లుసొసైటీలో ఇప్పటి వరకు మొత్తం 50 మంది గీతకార్మికులుగా ఉన్నారు. ఇటీవల నూతనంగా తమను కల్లుగీత కార్మికులుగా గుర్తించాలని సుమారుగా 34 మంది ఎక్సైజ్ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఇందులో అధికారులు ట్యాపింగ్ టెస్టులు నిర్వహించి 25 మంది గీతకార్మికులుగా గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం.

**ట్యాపర్‌లు ఎవరు...ట్యాంపర్‌లు ఎవరు ...?**

కల్లుగీత కార్మికులుగా గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న తరువాత అధికారులు దరఖాస్తుదారుల స్థానికత, వృత్తి వంటి వాటిని పరిశీలిస్తారు. అనంతరం దరఖాస్తుదారుడు నిజంగా ఈత చెట్లు ఎక్కి కల్లుగీత గీయగలడో లేదో పరిశీలిస్తారు. ఇదంతా వీడియోలు, ఫోటోలు తీసి దరఖాస్తుదారుడు ఈత చెట్లు ఎక్కి చెట్టుకు ఎలాంటి నష్టం కలిగించకుండా చెట్లు గీయగలిగితేనే అతడిని గీత కార్మికుడిగా గుర్తిస్తూ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. కాని ఇటీవల షాద్‌నగర్ సొసైటీలో జరిగిన ట్యాపింగ్ (గీత) టెస్టుల్లో చాలామంది అనర్హులకు ట్యాపర్‌లుగా గుర్తింపు పొందినట్లు స్పష్టమవుతుంది. షాద్‌నగర్ పట్టణంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన వారిలో పలుకుబడి కలిగిన వ్యక్తులు, కనీసం ఈత చెట్లు ఎక్కలేని వారు కూడా గీతకార్మికులుగా గుర్తింపు పొందినట్లు తెలుస్తుంది. అవగాహన లేకున్నా వీరంతా ట్యాపర్‌లుగా మారడానికి అధికారులను మచ్చిక చేసుకుని ట్యాంపర్ చేశారని తెలుస్తుంది. ఈ తతంగం జరుగుతున్న తరుణంగా జిల్లా స్థాయి ఎక్సైజ్ అధికారికి కొందరు లిఖిత పూర్వక ఫిర్యాదులు చేశారు. అయినా దరఖాస్తు దారులు స్థానిక అధికారుల సహాయంతో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా గుర్తింపు పొందారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సాక్ష్యాలు పధిలం....!**

కల్లుగీత కార్మికుల గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎక్సైజ్ అధికారులు ట్యాపింగ్ టెస్టు నిర్వహిస్తారు. దరఖాస్తుదారుడు అధికారుల సమక్షంలో మోకు దరించి ఎవరి సహాయం లేకుండా స్వంతంగా ఈత చెట్లను ఎక్కి చెట్టుకు ఎలాంటి నష్టం కలగకుండా కల్లుగీత గీయవలసి ఉంటుంది. వీటన్నింటిని పరిశీలించి అధికారులు అతడిని కల్లుగీత కార్మికుడిగా గుర్తింపు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఇటీవల స్థానిక ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన ట్యాపింగ్ టెస్టులు ఎలా జరిగాయో, ఎంతమంది దరఖాస్తు దారులు ఈతచెట్లు ఎక్కి కల్లుగీత గీశారు అనే దానికి సంబందించి మేజర్‌న్యూస్ పూర్తి సాక్ష్యాలు సేకరించింది. గౌడ సామాజిక వర్గానికి చెందిన కొందరు ఇలా అనర్హులను గీతకార్మికులుగా గుర్తించడం పట్ల అసహనంగా ఉన్నారని సమాచారం. డబ్బు. పలుకుబడి ఉన్నవారు కల్లుగీత కార్మికులుగా అవతారం ఎత్తాల్సిన అవసరం ఏమొచ్చింది..? దీని వలన ఎవరికి లాభం..? గీత కార్మికులుగా గుర్తింపు పొందిన తరువాత వారు చేసే పనులు ఏమిటి అనే పలు ఆసక్తికరమైన విషయాలు మరో కథనంతో మీ ముందుకు.

## ప్రధానమంత్రి 129వ మన్‌కి బాత్



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది 129 మన్‌కి బాత్ కార్యక్రమం మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ శాఖ కార్యాలయంలో పలువురు బిజెపి నాయకులు అంతా కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మోది మాట్లాడుతూ 2025లో జరిగినటువంటి ఎన్నో సంఘటనలు గుర్తు చేశారు. దేశంలోని ప్రజలు విజ్ఞాన, వైజ్ఞానిక రంగంలో అలాగే యువత క్రీడల్లో 2025లో జరిగిన ప్రపంచకప్పు, మహిళా క్రికెటర్ వరల్డ్‌కప్‌ను గెలవడం, ఆసియా కప్‌ను కూడా కైవసం చేసుకొవడం జరిగిందన్నారు. అలాగే ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి సైనిక శక్తి చేసించామన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, ప్రధాన కార్యదర్శి జి. వినోద్, ప్రధాన కార్యదర్శి శివరాంరెడ్డి, వర్కింగ్ ప్రిసిడెంట్ రాజేశ్, వైస్ ప్రసిడెంట్ మధు, ఒరిస్ పి. మధుతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మణికొండ మున్సిపల్‌లోని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 140 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌పార్టీ పేద ప్రజల కుంటుంబాలలో వెలుగులు నింపిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం సినియర్ కాంగ్రెస్ నాయకులు బి. రాజు, ముత్యాలు, యాలల నరేష్, తాజుద్దీన్, సతీష్, ఇందిరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వాసిరెడ్డి నరేష్, రమేష్, అఖిల్, ఏ.రాజు, ప్రవీణ్‌కుమార్, శివారెడ్డి, ప్రభావతి, రవికాంత్, జగన్, శివయ్య, సాయిత్రి, రాము, మహేష్‌బాబు, మాధవి, మారుతి, కమలాకర్‌తో పాటు పాల్గొన్నారు.

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): గ్రామాన్ని ఆదర్శంగాతీర్చిదిద్దుతామని సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి అన్నారు. కందుకూరు మండలంలోని లేమూర్ గ్రామ పంచాయతీలో బ్రెముకల కుంట సుందరీకరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పారిశుద్ధ్యం పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలు ఆహ్లాదకరంగా ఉండడానికి చెరువుల సుందరీ కరణ చేయడానికి పూనుకున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముచ్చర్ల పూజ శివ, చిన్నగళ్ళ ప్రమీల సుకుమార్, గ్రామస్తులు మూల నరసింహారెడ్డి, సురసాని ఉదయ్ రెడ్డి, పులి వెంకటేష్, చిన్నగల శ్రీకాంత్, సందీప్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అతలేటిక్ పోటీలో బంగారు పతకం సాధించిన మైలవరపు భవాని

గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) రాష్ట్రస్థాయి మాస్టర్స్ అతలేటిక్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ చాంపియన్షిప్ –2025 పోటీలు డిసెంబర్ 27 28 తేదీలో కరీంనగర్ జిల్లాలోని ముకారపు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలో చైతన్య భారతి ఇంజనీరింగ్ కళాశాల లో ఉద్యోగం చేస్తున్న బండ్లగూడ జాగిర్ సర్కిల్ కు చెందిన మైలవరపు భవాని బంగారు పథకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి అతలేటిక్ పోటీలో తనకు రెండు బహుమతులు దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. 1500 మీటర్ల పరుగు పోటీల్లో బంగారు పతకం ఐదువేల మీటర్ల నడక పోటీల్లో కాస్య పథకం దక్కిందని వెల్లడించారు. ప్రభుత్వం తనకు మరింత ప్రోత్సాహాన్ని కల్పిస్తే రాష్ట్రానికి మరిన్ని పథకాలను సాధిస్తానని వెల్లడించారు.



# సమాజ నిర్మాణంలో యువతే ముందుండాలి

## సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తి రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): సామాజిక బాధ్యతను ధ్యేయంగా తీసుకుని యువత సేవాభావంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తి రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం వార్డు అన్నోజిగూడ యాదాద్రి పార్కులో ఆదివారం సూర్య యూత్ 2026 క్యాలెండర్‌ను పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ... గత 27 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన సూర్య యూత్ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. పేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచే యువజన సంఘాలు సమాజాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. సమాజంలో పలు రకాల రుగ్మతలను తొలగించే విధంగా యువతను పెడదారి పట్టకుండా చైతన్యం చేయడంలో యువజన సంఘాల కృషి చాలా అవసరమని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే సేవాభావంతో కార్యక్రమాలను విస్తరించి యువతకు ఆదర్శంగా నిలవాలని సూర్య యూత్ సభ్యులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు యాంజల భాస్కర్ గౌడ్, కే.ఎం.రెడ్డి, మాదిరెడ్డి మంగ రెడ్డి, కాసుల వెంకటేష్ గౌడ్, కోటా నర్సింహా రెడ్డి, మట్టా రమేష్, అల్వాల వెంకటేష్ గౌడ్, అల్వాల సంతోష్ గౌడ్, సూర్య యూత్ అధ్యక్షులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి యంజల శివ గౌడ్, యూత్ సభ్యులు బతుకుల శ్రీకాంత్ గౌడ్, అర్జున్ రెడ్డి, ఇసుక రాఘవేందర్ రెడ్డి, మహేష్ ముదిరాజ్, లోకేష్ రెడ్డి, చిక్క విక్రమ్ గౌడ్, జవాజీ విక్రమ్, కొంతం కిరణ్ రెడ్డి, లాకన్, కృష్ణ, రామానందం, ప్రభాకర్, బాలరాజు, ప్రణత్, వర్షిత్, మట్టా శివ, సాయి గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టింది బీఆర్ఎస్

★ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల భారంలో కూరుకుపోయే స్థితికి తీసుకొచ్చిన బాధ్యత పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఘట్‌కేసర్ పట్టణంతో పాటు 7వ డివిజన్‌లోని అవుషాపూర్, అంకుషాపూర్, ఎదులాబాద్, ఘణపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వేముల మహేష్ గౌడ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘమైన, గౌరవప్రదమైన చరిత్ర ఉందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ త్యాగ ఫలితంగానే సాధ్యమైందని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఆర్థికంగా బలమైన తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజ్ఞా పాలనతో అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి అప్పులపై అప్పులు చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టిందని విమర్శించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలంటే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్‌కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల్ యాదవ్, మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, మాజీ సర్పంచ్లు నానావత్ రూప్ సింగ్ నాయక్, వేముల మమత మహేష్ గౌడ్, బద్దం గోపాల్ రెడ్డి, మెడబోయిన వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటీసిలు కందుల కుమార్, గట్టగల్ల రవి, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి కవాడి మాధవ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు సగ్గు అనిత, మెరుగు నరేష్ గౌడ్, సామల అమర్, వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, విశ్వనాథ్, వేముల గోవర్ధన్ గౌడ్, గర్జకుంట నర్సింహా, మెట్టు నర్సింహా, వేముల శంకర్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, కావడీ వామన్ రెడ్డి, సందీప్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఖయ్యూం, షారుక్, రెహమాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక

★ ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా భాస్కర్ ఎన్నిక



పూడూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): పూడూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా చంగోముల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షునిగా దేవనోనిగూడ ఉప సర్పంచ్ యు.భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డిని, ఉప సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన భాస్కర్ లకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుని ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేదానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మండల సర్పంచుల సంఘం అధ్యక్ష పదవి కట్టబెట్టిన స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి, మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందరి సహకారంతో మండల అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.



## వీరసేవ సమాజం నూతనంగా ఎన్నికైన కరన్ కోట్ సర్పంచ్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ తుపాకుల బసప్పకు సన్మానం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): కరణ్ కోట్ పంచాయితీ కి ఏకగ్రీవంగా ఎన్నికైన రాజకుమార్, తుపాకుల బసప్ప మాజీ ఎంపీపీ శరన్ బసప్ప ను వీరసేవ సమాజం తరఫున ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజకుమార్ మాట్లాడుతూ... వీర సేవ సమాజానికి నా వంతు సాయం ఎల్లవేళలా అందిస్తానని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తేవడానికి కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రజలు పెద్దలు నాపై విశ్వాసం పెట్టి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరసేవ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి,సభ్యులు గాజుల బసవరాజ్, శంషాబాద్ చెంద్ర శేఖర్, డి మల్లికార్జున్, ఏ శివకుమార్, నాగు శెట్టి మహేష్ పటేల్, గ్రామస్తులు రాజు అన్న పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల ఆత్మగౌరవం

★ అగ్గనూర్ సర్పంచ్ పినమోని మంజుల భీమప్ప



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. నాకు రెండవసారి సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించిన గ్రామస్తులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అగ్గనూర్ గ్రామాన్ని అదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా కృషి చేయాలని మహిళా సంఘం సభ్యులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు.మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల వైపు పిల్లలు పెడదారి పట్టకుండా కాపాడుకోవాలని,నిపుణులైన ఉపాధ్యాయులు,మెరుగుపడిన సదుపాయాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించాలని సూచించారు.ఈ కార్యక్రమం అగ్గనూరు ఉపసర్పంచ్ ఉప్పరి వెంకటయ్య మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సత్కారం

## పాల్గొన్న దోమ మండల సర్పంచ్‌లు



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కాంగ్రెస్ సర్పంచ్‌లకు ఆత్మీయ సత్కారం కార్యక్రమములో మంత్రి శ్రీధర్ బాబు తో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి దోమ సర్పంచ్ లు మాలి శివకుమార్ రెడ్డి, గొడగొనిపల్లి సర్పంచ్ గుజ్జ దశరథ్ రెడ్డి, మోత్కూర్ సర్పంచ్ ఆనంద్, బాస్ పల్లి సర్పంచ్ టీ. అనంతయ్య,కొత్తపల్లి సర్పంచ్ భాటోల్ల సుగుణ సుందరి చిన్నయ్య, తిమ్మాయి పల్లి రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం తుక్కుగూడ, విజయ సాయి హాస్పిటల్ ఎదురుగా నివాసముంటున్న ముచర్ల దేవేందర్ కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అతని కుమార్తె త్రివేణి (28) గృహిణి, వివాహిత. ఈనెల 23న క్రిస్మస్ పండుగ సందర్భంగా దేవేందర్ కూకట్ పల్లిలో ఉంటున్న తన కుమార్తెను, మనవడు దేవాన్ష్ ను తన ఇంటికి తీసుకువచ్చారు. పండుగ అనంతరం ఈ నెల 27న రాత్రి సుమారు 10గంటలకు కుటుంబ సభ్యులందరూ నిద్రపోయారు. మరుసటి రోజు 28న ఉదయం 5:30 గంటలకు దేవేందర్ నిద్రలేచి చూడగా తన కుమార్తె ఇంట్లో కనిపించలేదు. దీంతో దేవేందర్ చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల ఇళ్లలో తన కుమార్తె గురించి వెతికిన ప్రయోజనం లేకపోయింది. దీంతో పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేస్తాడు...



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: (డిసెంబర్ 29) మండల పరిధిలోని తుంపల్లీ లో ఆదివారం నాడు ఉదయం స్థానిక ఎమ్మెల్యే శంకరన్న నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రామచంద్రయ్య ఎన్నికలలో ఇచ్చిన మాట ను నిలబెట్టుకున్నా టారు అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఇంకా మొన్ననే ప్రమాణ స్వీకారం చేశారు అని ఆయన అన్నారు. గ్రామస్థులు ఓపిక పట్టండి సర్పంచ్ రామచంద్రయ్య ఇచ్చిన హామీలు అమలు చేస్తాడు నేను గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకు నీ బి టీ రోడ్, సి సి రోడ్లు, డ్రైనేజీ. పలుఅభివృద్ధి పనులు చేసి చూపిస్తామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. గ్రామ ప్రజలు సర్పంచ్ కు చేదోడవాదోడుగా ఉండి అందరికీ ప్రభుత్వ పథకాలు అందేటట్టు చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు వస్తాయి.... పోతాయి ఓడినా గెలిచినా.. గ్రామానికి సేవలు అందించా. లని ఎమ్మెల్యే శంకరన్న అన్నారు. మీ గ్రామ యువకులు, పెద్దలు మహిళలు తదితరులు సర్పంచ్ వెంబడి ఉండి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయించుకోవాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, నూతన సర్పంచ్ లు గుల్లం పల్లి సర్పంచ్ ఇరాని జంగయ్య, చౌదరి గూడెం గ్రామ సర్పంచ్ బొడ ము పాటి శ్వేత చంద్రబాబు గౌడ్, తుమ్మల పల్లి గ్రామ సర్పంచ్ సాన సలీమ్ అర్షాద్, జాకారా ము సర్పంచ్ చంద్ర శేఖర్, నర్సింహులు, పావని సివమౌలి, నిలయా, చందు నాయక్, కుమార్ నాయక్, సునీత రాములు, కాంగ్రెస్ నాయకులు షాద్ నగర్ మార్కెట్ చేర్మెన్ సులోచన కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, బాల్ రాజు, షాద్ నగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత, ఈ. చిన్న చెన్నయ్య, ఈ. గోపాల్, బైర ము పల్లి మల్లేశ్, గుల్లం పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి పల్లి నర్సింహులు, ఎస్. కృష్ణయ్య, బోయ ఆంజనేయులు, బోయ యాదయ్య, గ్రామ పెద్దలు మహిళలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎలుక గూడెం లో. ఎల్లమ్మ తల్లి కి ఘనంగా పూజలు.

ఎలుక గూడెం గ్రామ సర్పంచ్ బంద్యాయ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడు సర్పంచ్ నేతృత్వంలో ఎల్లమ్మ తల్లి కి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మెల్యే శంకరన్న ప్రత్యేక న్గా హాజరై పూజలు చేశారు.

## శంకర్పల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్కతల సురేందర్ గౌడ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)శంకర్పల్లి మండల పరిధిలో గల సర్పంచులకు ఎల్లప్పుడు తాను అందుబాటులో ఉంటాననీ నూతన సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పర్వేద గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని ఎస్ వి గార్డెన్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షుడిగా సురేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు అన్ని గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అందరం కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రయ్య, అనంతరెడ్డి, సర్పంచులు రవీందర్ రెడ్డి, శేఖర్, అజిజ్, నరసింహ, లక్ష్మణ్, కృష్ణారెడ్డి, బీరయ్య, ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలవాలి

**-రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు - కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించిన మంత్రి**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28:): గ్రామపంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన విధంగానే వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శంషాబాద్ లో కందుకూరు మండల నూతన సర్పంచులు, వార్డు సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కే ఎల్ ఆర్ ఆధ్వర్యంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన ప్రజా ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, జైత్వారం సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి, గుమ్మడవెల్లి సర్పంచ్ పల్స మహేష్ గౌడ్, బాచుపల్లి సర్పంచ్ కొంత సబితా యుగేందర్ రెడ్డి, సరస్వతి గూడ సర్పంచ్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, సార్లరావుపల్లి సర్పంచ్ శ్రీను నాయక్,దెబ్బడగూడ సర్పంచ్ మల్లేపల్లి బాలరాజ్, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్,మాజీ సులేమాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులదే విజయం : మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులదే విజయం ఖాయమని మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని మనీ గార్డెన్ లో మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ఇంకా గుర్తుపెట్టుకున్నారని, తాము చేసిన అభివృద్ధి తమ విజయానికి ఖాయం అవుతుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, రాష్ట్రంలోని మున్సిపాలిటీలకి అత్యధిక నిధులు వచ్చాయని, మున్సిపాలిటీల అభివృద్ధికి టిఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్, మహేందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అండగా ఉంటాం



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) నూతనంగా గెలిచిన సర్పంచులకు అభివృద్ధిలో అండగా ఉంటాం, నిరంతరం ప్రజల్లోనే ఉండి ఆదర్శవంతంగా పనిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం షాబాద్ లో ఈసర్ పెట్రోల్ బంక్ వద్ద బంక్ ఓనర్ తాజోద్దీన్, ఆయన కుమారుడు సిరాజోద్దీన్ నూతనంగా గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా గ్రామాల్లో గెలిచిన సర్పంచులకు ప్రభుత్వ పరంగా, అధికార పార్టీ పరంగా అభివృద్ధిలో అండగా నిలబడతామన్నారు. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని, నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ఆదర్శవంతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, నూతనంగా గెలిచిన సర్పంచులు అశోక్, లావణ్యచెన్నయ్య, ప్రభాకర్ రెడ్డి, స్వరూపమహేందర్ గౌడ్, శాంతమ్మయాదయ్య, ఉపసర్పంచ్ దండు రాహుల్ గుప్తా, వార్డుసభ్యులు చంద్రయ్య, శ్రీనివాస్, యోగేశ్వర్, సర్దార్నగర్ ఏఎంసీ డైరెక్టర్లు అక్తర్పాష, సంజీవరెడ్డి, నాయకులు ఖుద్దూస్, ఖాజామియాపటేల్, మోహిజోద్దీన్, సుభాష్ రెడ్డి, గౌరీశ్వర్, రమేష్, రామస్వామి, అంజనేయులు, నర్సింహులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ నిరసన



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 28): గ్రామాలలో వలసలు నివారించి కూలలకు ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో గతంలో యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పేరును నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ పథకం పేరును మార్చడం అవివేక మని మండిపడుతూ ఆదివారం మాడ్గుల మండల కేంద్రంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాల్ - మాడ్గుల ప్రధాన రహదారిపై బైటాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పేరులో జాతిపిత మహాత్మాగాంధీ పేరు ఉన్నందున్నే బిజెపి ప్రభుత్వం ఆ పథకం పేరును మార్చి స్వాతంత్ర సమరయోధులను అపహాస్యం చేస్తున్నట్లు విమర్శించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పాత పేరుతోనే జాతీయ ఉపాధిహామి పథకం కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాడ్గుల, అప్పారెడ్డిపల్లి సర్పంచ్లు ముదివెంటి రజితదేవయ్యగౌడ్, కాస సత్యనారాయణ, మాడ్గుల ఉపసర్పంచ్ సూధిని శరత్రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా వర్కింగ్ప్రెసిడెంట్ జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మె వెంకటయ్యకురుమ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నమ్మకంతో విజయాన్ని అందించిన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని కేఎల్ఆర్ అభినందిస్తూ... గ్రామ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎగిరి శెట్టి నరేష్, వార్డు సభ్యులు ఎర్ర ప్రమీల, ఎగిరిశెట్టి రాజు, దువ్వాసి నరసింహ, ఎర్ర మానస, మద్దెల శాంతమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు చెవులపల్లి కృష్ణ, ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం, శంకరయ్య యాదవ్, కత్తుల శ్రీశైలం, పెదగాని మహేందర్, హరీష్ గౌడ్, ధనుంజయ, ఉన్ని జగన్, జహంగీర్, పెదగాని జంగయ్య, ఎర్ర ప్రభు, లక్ష్మీబాయి, యాలాల రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే లక్ష్యంగా సంఘం ప్రయాణం

★ కీసర మండల అంబేద్కర్ సంఘం నూతన ప్రమాణ స్వీకారం అధ్యక్షులుగా కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శిగా మంచాల సంజీవ బాధ్యతల స్వీకరణ







కీసర, మేజర్ న్యూస్,(డిసెంబరు 28): స్వతంత్ర భారత దేశానికి రాజ్యాంగంను అందించిన మహనీయుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉమ్మడి కీసర మండలం డివిజన్– కీసర సర్కిల్ నూతన అంబేద్కర్ సంఘం కమిటీ పనిచేస్తుందని అధ్యక్షుడు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవలు పేర్కొన్నారు. ఆదివారం కీసర అంబేద్కర్ చౌరస్తాలో మండల అంబేద్కర్ సంఘం నూతన కమిటీని సంఘం సీనియర్ నాయకులు చినింగని బాల్ రాజ్ నాయకత్వంలో ప్రమాణ స్వీకారం చేపించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిటీ 203వ జ్ఞానమాల సమర్పించారు. అనంతరం అధ్యక్షుడు కర్రె గణేష్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశ ప్రజలకు కల్పించిన హక్కులను, రాజ్యాంగ ఫలాలను ప్రజల్లోకి తీసికుపోయెలా కృషి చెస్తామన్నారు. అంబేద్కర్ తన జీవిత ప్రయాణంలో ఎదురుకున్న విషయాలను ప్రజలకు వివరిస్తామన్నారు. సంఘం ఆధ్వర్యంలో నూతన ఒరవడినికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని ప్రధానంగా ఓటు హక్కు ప్రముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందరి సమిష్టి సహకారంతో 2సంవత్సరాల పదవికాలంను ఆదర్శవంతంగా నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం వివిధ పార్టీల నేతలు, అంబేద్కర్ అభిమానులు, వివిధ గ్రామాల ప్రజలు నూతన కమిటీని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణస్వీకరంకు ముందు నూతన కమిటీ కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుకున్నారు. మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, బత్తుల ఆంజనేయులు, పులిపాక తిరుపతి, బొల్లి మహేష్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శి సుమన్ బన్నీ, తాళ్ళ కిరణ్, గంగి ఆంజనేయులు, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగ్, ముఖ్య సలహాదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకటేష్, మంచాల రాజలింగం, రాగుల రమేష్ ముదిరాజ్, దాయర బాల్ నర్సింహ, మొరుగు రవీందర్ బాధ్యతలు స్వీకరిస్తు ప్రమాణం చేయగా మండల మాజీ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, మాజీ కోశాధికారి కానుకుంట్ల శ్యామ్ కుమార్, కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు కోల బాల్ రాజ్ యాదవ్, మెడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్త, జిల్లా బిజెపి నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాయల శ్రావణ్ గుప్త, నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర వినోద్, మండల మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కర్రె బాలమని, సూర్య పత్రిక జిల్లా స్టాఫర్ పన్నాల



బాల్ రెడ్డి, మండల అంబేద్కర్ సంఘం నాయకులు మంచాల జగన్నాథం, పండుగ రాజలింగం, తుడుం బాల్ రాజ్, ఎర్రోల సాయిలు, బండెలా పరమేష్, గంగి సుధాకర్ ,దాయర శ్రీనివాస్, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు పలువురు పాల్గొన్నారు.

# సురక్షిత నూతన సంవత్సరమే లక్ష్యం : సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు

★ సైబర్ మోసాలు , చైనా మాంజా, మద్యం మత్తుకు ఫుల్ స్టాప్



కీసర, మేజర్ న్యూస్(డిసెంబర్ 28): సైబర్ నేరాల నియంత్రణతో పాటు ప్రజా భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" (స్కామ్ సే బచావో థీమ్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీసర పోలీస్ స్టేషన్ సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు స్టేషన్ పరిధిలోని ప్రజలు, యువతకు సైబర్ భద్రత, రోడ్డు భద్రత, నూతన సంవత్సర వేడుకలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదివారం విస్తృత అవగాహన కల్పించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం:

ఇటీవల కాలంలో చోటుచేసుకున్న అనేక సైబర్ మోసాల ఉదంతాలను గుర్తు చేస్తూ, చిన్న నిర్లక్ష్యం కూడా భారీ ఆర్థిక నష్టానికి దారి తీస్తుందని సీఐ ఆంజనేయులు హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్, ఫిషింగ్ లింకులు, నకిలీ యాప్‌లకు స్పందించవద్దని, ఓటీపీ, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా రీరీరీ.ఛిడచ్ఛట ఛిటజీర్ఝు. జౌ6.జీ ద్వార, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో మద్యం మత్తుకు దూరంగా ఉండాలి:

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా యువత అడ్డగోలిగా మద్యం సేవించి తమ ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని సూచించారు. ఆనందోత్సవాలు శాంతియుతంగా, భద్రతతో సాగాలంటే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని పేర్కొన్నారు.చైనా మాంజా ప్రాణాంతకంసంక్రాంతి సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో నిషేధిత చైనా మాంజాను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడొద్దని సీఐ స్పష్టం చేశారు. నిన్నటికి నిన్న మండల కేంద్రంలో జశ్వంత్ రెడ్డి అనే యువకుడు చైనా మాంజా కారణంగా తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న ఘటనను ఉదాహరణగా పేర్కొంటూ, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా యువత, బాలలు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ:

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం ప్రాణాంతకమని, యూ–టర్న్‌ల సమీపంలో ప్రధాన రోడ్లపై రాంగ్ రూట్‌లో వెళ్లడం వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం, చీర్యాల సాయి నగర్, మల్లన్న గుడి, వర్ధన స్కూల్ పరిసర ప్రాంతాల్లో వాహనదారులు, పాదచారులు మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అనుమతుల్లేని ఈవెంట్లపై కఠిన చర్యలున్యూ ఇయర్ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫార్మ్ హౌస్‌లలో అనుమతులు లేకుండా ఈవెంట్లు నిర్వహించడం, మద్యం సేవించడం, డీజేలు పెట్టి అశ్లీల కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని యువతను సీఐ ఆంజనేయులు హెచ్చరించారు.

ఇన్వెస్ట్మెంట్– కెవైసి– లోన్ యాప్ మోసాలపై అవగాహన:

ఇన్వెస్ట్మెంట్ మోసాలు, కేవైసి పేరుతో జరుగుతున్న మోసాలు, లోన్ యాప్ హెరాస్మెంట్, సోషల్ మీడియా ఎక్స్‌టార్షన్ వంటి ప్రధాన సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన అవసరమని సీఐ ఆంజనేయులు తెలిపారు. అనంతరం సైబర్ నేరాల నియంత్రణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కీసర పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్సై నాగరాజు, ఎస్సైలు లక్ష్మన్, శ్రీనివాస్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఎవ్వరిని పార్టీ సహించదు

- పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన ఆరుగురు సస్పెండ్
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ వెల్లడి



ధారూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): పార్టీ కి వ్యతిరేకంగా పనిచేస్తే ఎవ్వరిని పార్టీ సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ తెలిపారు.మండల పరిదిలోని దోర్నాల గ్రామ కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.పార్టీ నుండి సస్పెండ్ అయిన వారిలో భీమ్ రెడ్డి, వీరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మల్ రెడ్డి,హరిజన బాలరాజ్,షేక్ నజీర్ ఉన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థికి ప్రచారం చేసినందుకు వీరిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

# బస్సులు లేక ప్రజల ఇక్కట్లు

★ పోతారం– అనంతారం రోడ్డు దుస్థితిపై బీజేపీ నిరసన



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): ఎంసీ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోతారం గ్రామంలో గత కొన్ని రోజులుగా బస్సులు రాక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2023లో రోడ్డు మంజూరైనప్పటికీ సమస్యను ఎన్నిసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.పోతారం గ్రామం నుంచి అనంతారం గ్రామం మధ్య రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రైవేట్ ఆర్టీసీ బస్సులు గ్రామానికి రావడం నిలిచిపోయింది. ఈ సమస్యను పలుమార్లు హకీంపేట్ ఆర్టీసీ డీఎంకు నివేదించినా ఎలాంటి ఫలితం లేకపోయిందని తెలిపారు. అధికారుల వైఖరి తూతూ మంత్రంగా మారిందని, కేవలం నాలుగు ట్రిప్పుల కంకర పోసి కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు గుంతల్లో మట్టిపోసి అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తప్పట్లు నరేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు నందాల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, ఉపాధ్యక్షులు సింగం విజయలక్ష్మితో పాటు సీనియర్ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తక్షణమే పోతారం?అనంతారం రోడ్డు పనులు పూర్తి చేసి బస్సు సౌకర్యం కల్పించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తా

# ధర్మసాగర్‌లో బురుజు మైసమ్మ బోనాలు



చేవెళ్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)చేవెళ్ల మండలం ధర్మసాగర్ గ్రామంలో ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే బురుజు మైసమ్మ, బొడ్రాయి, గ్రామదేవత బోనాల పండుగ ఉత్సవాలు ఆదివారం కన్నుల పండువగా జరిపారు. మహిళలు బోనాలు ముస్తాబు చేసి పోతురాజు, శివ సత్తుల పూనకాలతో డప్పుల దరువులతో ఊరేగింపు చేపట్టారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేవ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 28): మహేశ్వరం మండలంలోని సిరిగిరిపురంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికై గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన ప్రారంభానికి ముందు మహనీయులైన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప విషయమని, ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే దేశానికి, సమాజానికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే , ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, వాటిపై ప్రశ్నిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శలు చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా భారీ నుంచి అతి భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వ అహంభావాన్ని ప్రజలే దెబ్బతీస్తారని సబితా ఇంద్రారెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు. సిరిగిరిపురం గ్రామస్తులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అభివృద్ధి విషయంలో నిధులు ఎక్కడి నుంచైనా తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు.

ఎన్నికలు ఎప్పుడైనా కేసీఆర్ అధ్యక్షతన, తన నాయకత్వాన్ని బలపరచి పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

## ప్రజల మద్దతుతో డంపింగ్ యార్డ్ తొలగిస్తాం : జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత







ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) ప్రజల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని గుర్రం గుట్ట కాలనీలో ఇండ్ల మధ్యలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్ సందర్శనకు వచ్చిన ఆమెను కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో పర్యటిస్తూ డంపింగ్ యార్డ్ వద్దకు చేరుకొని అక్కడి పరిస్థితులను కాలనీ మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెత్త మంత్రి అయిన మున్సిపల్ మంత్రి సీఎం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇండ్లకు దూరంగా డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసం గతంలో ఎనిమిది కిలోమీటర్ల దూరంలో జనవాసాలు లేని ప్రాంతంలో నిర్మాణానికి గత ప్రభుత్వం కోటి 20 లక్షలు మంజూరు చేసిన, ప్రజలు ధర్నాలు, దరఖాస్తులు చేసిన మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు స్పందించలేదని చెప్పారు. పొమ్మనలేక పొగ పెట్టినట్లు ఇండ్ల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్తను కాల్చడం తో వెదజల్లే కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆమె చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులు డంపింగ్ యార్డ్ కారణంతో అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇటీవల ఓ బాలింతరాలు మృతి చెందినట్లు గుర్తు చేశారు, స్థానిక ఎమ్మెల్యే విద్యావంతుడు, విజ్ఞుడు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారని భావిస్తున్నట్లు వివరించారు, డంపింగ్ యార్డ్ ను ఎమ్మెల్యే సందర్శించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఫిబ్రవరిలో జాగృతి జనం బాట ముగిసిన వెంటనే హైకోర్టు ను ఆశ్రయించి ప్రజల మద్దతుతో డంపింగ్ యార్డును జాగృతి ఆధ్వర్యంలో తొలగిస్తామని ఆమె ప్రకటించారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి



చింపుల సత్యనారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్28) : జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి రాష్ట్రంలోని సర్పంచ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు చింపుల సత్య నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామాలకు నిధులు ఇవ్వను, రాజకీయంగా ఎదగనివ్వను, సర్పంచ్‌లను చంపేస్తానని ఎమ్మెల్యే బెదిరించడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలకు వచ్చే నిధులు రాజ్యాంగబద్ధమైనవని, అవి ఎమ్మెల్యే సొంత డబ్బులు కావాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తీరు దొరల అహంకారాన్ని తలపిస్తుందని, ఇది సర్పంచ్‌ల హక్కును హరించడమేనని చెప్పారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలు సర్పంచ్‌ల మనోభావాలను దెబ్బతీశాయని, ఆయనపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడుదాం



కీసర, మేజర్ న్యూస్,(డిసెంబర్ 28): దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి జ్ఞానానికి ప్రతీకగా వారం వారం పూలహారం కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం 199వ వారాన్ని పూల హారాన్ని ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్జికే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముద్దసాని నరేష్ కుమార్ హాజరై ఆ మహా నాయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలను అందరం కలిసి ముందుకు తీసుకుపోదాం అని అన్నారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం,ఆర్ జీ కె కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాట రాజు,గౌరవ అధ్యక్షుడు అబ్బులు,ఆర్ జీ కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు రాములు,మాజీ అధ్యక్షుడు,ఆర్ జీ కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మోతే రాజేంద్ర ప్రసాద్,మాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు,ఆర్ జీ కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ,గ్యాస్ వెంకటేశ్,పోతుల వెంకటేశ్వర రావు,పెద్దలు కనకరాజు, కాలనీ లోని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత

## ★ ఎక్సైజ్ పోలీస్ అధికారులు,పూర్తిగా వైఫల్యం కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య




యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 29): మండల కేంద్రంలో కేవీపీస్ ఆధ్వర్యంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం గంజాయి డ్రగ్స్ ని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందిన ప్రభుత్వాలు యువతను పెడదారి పట్టిస్తూ అనేక కుటుంబాలను యువత భవిష్యత్తును సర్వే నాశనం చేస్తున్న పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గం అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాండూరు నియోజకవర్గంలో మద్యం గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటైనటువంటి యువత గొడవలు హత్యలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతూ సాయిపూర్ అనూష ఘటన మరువక ముందే రాజీవ్ కాలనీలో యువత మద్యానికి బానిసై యువత గొడవలు పాల్పడుతూ గొడవ నివారించడానికి అడ్డుకున్న నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని చంపడం ఇలాంటి దారుణాలు జరగడానికి ప్రధాన కారణం మద్యం గంజాయి డ్రగ్స్ తాండూరు నియోజకవర్గంలో ఏరులై పారుతున్న పల్లెలకు చేరిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని దీని తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యువత వారి భవిష్యత్తును నాశనం చేసుకొని డ్రగ్సు మద్యం గంజాయికి బానిసై పెడదారి పడుతూ భవిష్యత్తులను నాశనం చేసుకోవడానికి ప్రధాన కారణం డ్రగ్సు మద్యం గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటిన ఆచరణలో చేతలు గడప దాటడం లేదు ఎంతోమంది ప్రజలు విద్యార్థులు మద్యానికి బానిసై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. అనేక మంది కుటుంబాలలో మద్యానికి బానిసైన అటు వంటి వ్యక్తుల వల్ల పేద కుటుంబాలన్నీ మహిళలపై భారం పెరుగుతుంది దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు, హత్యలు ప్రాణాలు గొడవలు జరగడం ఇలాంటి మద్యం గంజాయి డ్రగ్స్ బెల్ట్ షాపులు వల్ల జరుగుతుంది అని అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ పేదల జీవితాలతో చెలగాట మాడుతున్న ప్రభుత్వాలు ఎక్సైజ్ అధికారులు పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఇలాంటి వాటి పైన ఉక్కు పాదం మోపి అరికట్టాలని ప్రజా సంఘాల డిమాండ్ చేశారు లేకపోతే మహిళలు యువత నిరుద్యోగులు అందరినీ సమీకరించి పెద్ద ఎత్తున మద్యపానానికి వ్యతిరేకంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని డిమాండ్ చేశారు.

## సాయి బాలాజీ కాలనిలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ సాయి బాలాజీ కాలనిలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. కాలనీ వాసులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి పడిపూజలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, పరస్పర స్నేహాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గిరి ముదిరాజ్, చినరావుల రవి కుమార్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, భక్తులు సాయి బాలాజీ కాలనిలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తి పరవశంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# అయ్యప్ప నామ స్మరణతో మార్మోగిన ముడిమ్యాల

### –గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పపడిపూజ





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 28) ః స్వామియే శరణం అయ్యప్ప....శరణం శరణం అయ్యప్ప.... స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ముడిమ్యాల గ్రామం మార్మోగింది. మండల పరిదిలోని ముడిమ్యాల గ్రామంలో ముడిమ్యాల సహకార సంఘం మాజీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. గురుస్వామి ఉమాశంకర్‌రెడ్డి కరకములచే ఉదయం గణపతి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య హజరైన ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని, భక్తిమార్గాల్లో నడుచుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. భగవంతుని స్మరించుకోవాలని సూచించారు. పూజ అనంతరం గురుస్వాముల సమక్షంలో గోనె ప్రతాప్‌రెడ్డి, ముడిమ్యాల ఉప సర్పంచ్ గోనె జంగారెడ్డి పడిని కాల్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. జడల రమేష్ భజన బృందంచే ఆలపించిన భక్తిగీతాలు భక్తులను ఆకర్షించాయి. ఈ పడి పూజ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అయ్యప్పస్వామి భక్తులు, గ్రామస్థులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మహిళలు, గ్రామస్థులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### – తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



కద్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామిల అమలులో సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని ప్రజలను నమ్మించి రెండున్నరేండ్లు అధికారంలో అట్టి హామిలను అమలుచేయకుండ ప్రజలను కాలయాపనతో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్నదని విమర్శించారు.జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కద్తాల్ మండలంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మండలపరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జాగృతి జనంబాట చేపట్టామన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు 2500, పెన్షన్ల పెంపు ఏమయ్యాయో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు జవాబు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకుడు రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈతకల్లులో క్రిమిసంహారకమందు కలిపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- ఆర్కపల్లి గీతాకార్మికుడికి చెందిన ఈతకల్లులో మోనోక్రోటోపాస్ మందు కలిపిన దుండగులు
- కల్లును ఎవరు సేవించకపోవడంతో తప్పిన ప్రాణనష్టం
- ఘటనస్థలాన్ని పరిశీలించి మాడ్గుల పోలీసులు, ఆమనగల్లు ఎక్సైజ్ అధికారులకు సమాచారమిచ్చిన ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): తెలంగాణలో ప్రకృతివరప్రదాయినీగా పేరున్న ఈతకల్లులో క్రిమిసంహారక మందును మిలితం చేసి ప్రాణహాని తలపెట్టజూసిన గుర్తుతెలియని దుండగులను గుర్తించి కఠినచర్యలు చేపట్టాలని మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి కోరారు. ఈ మేరకు ఆర్కపల్లికి చెందిన గీతాకార్మికుడు యాచారపు శ్రీనివాస్‌గౌడ్ గత ఐదేండ్ల కాలంగా కల్లుగీత వృత్తిపై ఆధారపడి కుటుంబాన్ని పోశించుకుంటుండగా శనివారం అర్ధరాత్రి సదరు గీతాకార్మికుడికి చెందిన 5 ఈతచెట్లకు కట్టివుంచిన మట్టి పాత్రల్లో గుర్తుతెలియని దుండగులు క్రిమిసంహారక మందు అయిన మోనోక్రోటోపాస్‌ను కలిపివెళ్ళినట్లు సర్పంచ్ తెలిపారు. విషయం తెలుసుకున్న తాను వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌కు సమాచారం అందించగా పోలీసులు అక్కడికి చేరుకొని పురుగుల మందు కలిపిన కల్లు పసుపు రంగులో మారిఉండడాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు ఎక్సైజ్ అధికారులకు సైతం సమాచారం ఇవ్వడం జరిగిందని సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి వివరించారు. స్వచ్ఛమైన ఈతకల్లులో పురుగుల మందు కలిపి ప్రాణహాని తలపెట్టజూసినవారు ఎంతటివారైనా ఉపేక్షించకుండ ప్రభుత్వం కఠినచర్యలు చేపట్టాలని సర్పంచ్ కోరారు.

## జిహెచ్ఎంసిగా మారిన ఇదే పరిస్థితా



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):జల్ పల్లి మున్సిపాలిటీ జిహెచ్ఎంసిగా మారినా కాలనీలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది.రోడ్లపై ఎక్కడ చూసినా చెత్త, పందుల గుంపులతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీగా ఉన్నప్పుడు రోడ్లపై చెత్త కుప్పలతో పాటు, పందుల గుంపు ఉంటున్న అధికారులు సిబ్బందితో ఎప్పటికప్పుడు వాటిని తొలగించి స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దారు. కానీ ప్రస్తుతం జల్ పల్లి జిహెచ్ఎంసిగా మారింది. అధికారులకు బాధ్యత కూడా పెరిగింది, దీంతో ఇక్కడి సమస్యలు కూడా పెరుగుతాయో అనే ఆలోచనలో స్థానిక ప్రజలు ఉన్నారు. జల్ పల్లి జిహెచ్ఎంసిగా మారడంతో తమ ప్రాంతం సమస్యలు లేకుండా ఉంటుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేసిన పరిస్థితులు భిన్నంగా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జల్ పల్లి, మామిడిపల్లి, పహాడీ షరీఫ్, షాహినగర్, శ్రీరామ కాలనీ ప్రాంతాలలో పూర్తిస్థాయి రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. దానికి తోడు రోడ్లపై చెత్త, పందులతో దుర్వాసన చెంది తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో జల్ పల్లిని జిహెచ్ఎంసి డివిజన్ గా చేసిన, అధికారులు సమస్యల పట్ల పెద్ద వహిస్తారా, అన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏది ఏమైనాపటికి జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అవురుపల్లి 5వ వార్డుసభ్యుడికి ఎమ్మెల్యే కసిరెడ్డి అభినందనలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): మాడ్గుల మండలం అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, 5వ వార్డుసభ్యులు బాలమోని వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా 5వ వార్డుసభ్యులుగా కాంగ్రెస్ ప్యానెల్ నుండి గెలుపొందిన వెంకటయ్యగౌడ్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాతో సత్కరించి అభినందించినట్లు మాజీ సర్పంచ్ అలివేలుహరిమోహన్‌గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు అవురుపల్లి గ్రామాభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికి చేరేలా కాంగ్రెస్ శ్రేణులంతా కృషిచేస్తూ ప్రజల ప్రధాన సమస్యలను తనదృష్టికి తేవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి సూచించారని మాజీ సర్పంచ్ వివరించారు. అనంతరం మాడ్గుల మండలం నాగిల్ల గ్రామసర్పంచ్‌గా గెలుపొందిన పాలకూర్ల సంతోషరాజుగౌడ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని మాజీ సర్పంచ్ అలివేలుహరిమోహన్‌గౌడ్ వివరించారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో కాంగ్రెస్ నాయకులు అలువాల వెంకటయ్యగౌడ్, మల్‌రెడ్డి రఘుకిషోర్‌రెడ్డి, సొప్పరి రమేష్‌ముదిరాజ్ తదితరులు ఉన్నట్లు మాజీ సర్పంచ్ తెలిపారు.

### పులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో

## ఘనంగా కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవం

చార్మినార్, మేజర్ న్యూస్: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బహదూర్పుర నియోజకవర్గం దూద్ బోలి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఫతే దర్వాజా చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఇటీవల బీజేపీ ప్రభుత్వం ఎంఎన్ఆర్ఇజీఏ లోనుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి గాంధీ ఆలోచనలను, మహాత్మా గాంధీ, నెహ్రూ గార్ల పేర్లను కూడా స్మరించుకోకుండా చేయాలని కుట్ర పూరిత ఆలోచనలను తిప్పి కొట్టే సమయం ఆసన్నమైనదని ఆయన పేర్కొన్నారు.

## చరికొండలో ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవీర్భావ దినోత్సవ వేడుకలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో సర్పంచ్ పాలకూర్ల మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 141వ ఆవీర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా కాంగ్రెస్ గ్రామకమిటి నూతన అధ్యక్షులు రౌతు వెంకటయ్య కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్‌నేత పాలకూర్ల అద్దాల రాములుగౌడ్‌తో పాటు గ్రామపంచాయతి నూతన వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

▶▶ పేదల అభ్యున్నతికి కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్

▶▶ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 28) : పేదల అభ్యున్నతికి కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలో కేక్‌కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మున్సిపల్ అధ్యక్షుల బి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ...దేశసేవలో కాంగ్రెస్ పార్టీ 141 ఏళ్లు పూర్తి చేసుకుందని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఎంతో మందిని నాయకులను చేసి ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. ప్రజా సంక్షేమంలో ఎప్పుడూ ముందుడే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా ఐక్యమత్యంగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ, ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలన్నారు. అనంతరం నవాబ్ పేట మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దాదాపూర్ సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ శేఖర్, మీనాపల్లి కలాన్ సర్పంచ్ రమేష్, మాదిరెడ్డి పల్లి సర్పంచ్ గోపాల్ తదితర గ్రామాల సర్పంచ్‌లను శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు పడాల రాములు, పల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మున్నూర్ జనార్థన్, మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, నాయకులు శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్, ఊరెళ్ల యాదయ్య, సురేష్, రాజు, మైనార్టీ నాయకులు చాన్‌పాషా, లియాకత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

పూజలో పాల్గొన్న సర్పంచ్ రాజు గొల్లూరి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 28): మండలంలోని తూఫ్రాఖురు గ్రామంలో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజనిర్వహించారు. మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం అధ్యంతం భక్తిశ్రద్ధలతో జరుపుకున్న ప్రజలు పడి వెలిగించిన కన్నె సామి గొల్లూరి వినయ్ భక్తిశ్రద్ధలతో పూజించుకున్న చిన్న తుప్రా అయ్యప్ప స్వాములు పాల్గొన్న గురు స్వామి జంగయ్య గురు స్వామి ప్రవీణ్ గురు స్వామి ప్రశాంత్ గురు స్వామి రఘు రెడ్డి శ్రీకాంత్ గురు స్వామి, స్వాములు శేఖర్ రాజు శివ భాను తరుణ్ అనిల్ సాయిబాబా వరప్రసాద్, గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి, ఉప సర్పంచ్ దేశాల శేఖర్, వార్డ్ మెంబర్లు శ్రీకాంత్ రమేష్ గ్రామ పెద్దలు వోల్టా శ్రీనివాస్ స్వామి వాలుదాస్ రాఘువేందర్ చిటికల యాదగిరి గొల్లపల్లి నవీన్ రాఘువేందర్ ఆర్ రఘుపతి సందీప్ వోల్దాస్

## మైసిగండి సర్పంచ్‌ను సత్కరించి అభినందించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామ పంచాయతి సర్పంచ్‌గా గెలుపొందిన జఠావత్ ప్రేమ జవహర్‌లాల్ నాయక్‌ను రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సత్కరించి అభినందించినట్లు మైసిగండి కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు శంషాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సత్కార కార్యక్రమంలో మైసిగండి సర్పంచ్‌ను మంత్రి శ్రీధర్‌బాబు శాలువాతో సత్కరించి అభినందించినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సర్పంచ్‌గా పారదర్శకంగా సేవలందించాలని మంత్రి సూచించినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మైసిగండి సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్‌ను సత్కరించి అభినందించినట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, పార్టీ నాయకులు ,కార్యకర్తలతోకలిసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ,ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల అభ్యున్నతికి విప్లవాత్మకమైన పథకాలు తీసుకొచ్చి అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఆయన పేర్కొన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్‌అని ఆయన గుర్తు చేశారు. పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కేశవులు, మానయ్య, భాస్కర్ రెడ్డి, ఖలీల్, ఖాదర్ ,శ్రీశైలం ,అంజన్ రెడ్డి, సురేష్, అలీం, ప్రసాద్, సురేష్ ,రఫీ ,నాసర్, కుమార్, మహేష్ ,వెంకటేష్, శ్రీను నాయక్, నాయకులు కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## సుంకిరెడ్డి ఉచిత కంటివైద్య శిబిరంలో 114మందికి కంటి శుక్లాల అపరేషన్లు

★నేటితో ముగియనున్న ఉచిత కంటివైద్య శిబిరంలో 8రోజులుగా 3300 మందికి ఉచితంగా కంటిపరీక్షలు, 2247 మందికి కంటిఅద్దాల పంపిణీ, 178 మందిని కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం 8వ రోజుకు చేరింది. కార్యక్రమంలో భాగంగా 8రోజులుగా నిర్వహించిన శిబిరానికి మాడ్గుల మండలంతో పాటు సమీప గ్రామాలు, తాండాలకు చెందిన 5200 మంది హాజరుకాగా వారిలో శంకరా నేత్రాలయ కంటి వైద్యబృందంచే 3300 మందికి ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి 2247 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా 178 మంది కంటి శుక్లాల సమస్యతో బాదపడుతున్నట్లు గుర్తించి ఆపరేషన్లకు ఎంపిక చేయగా వారిలో 114 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసినట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు. సోమవారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ముగియనుందని, ఈనెల 30న కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేసుకున్నవారితో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ముఖాముఖి అయి వివరాలు తెలుసుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు నాగిల్ల శివ, ఎర్కలి శివ, రఘు, శ్రీపతి, శేఖర్, శ్రీను, భాస్కర్, వివిధ గ్రామాల ప్రజలు, శంకరా నేత్రాలయ వైద్యబృందం, సిబ్బంది పాల్గొన్నారు.

### మీర్ పేట్ లో ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్..17 బైక్‌లు స్వాధీనం

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఓ ద్విచక్ర వాహనాల దొంగను అదుపులోకి తీసుకున్నారు. వైన్స్ షాపుల వద్ద, పార్కుల వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలు చేస్తున్న వ్యక్తిని పట్టుకుని విచారణ చేపట్టారు. మీర్ పేట్ సీఐ శంకర్ కుమార్ నాయక్ వివరాల ప్రకారం.. నిందితుడి పేరు కోపులురి శ్రీను (39)తండ్రి వెంకటేశ్వర్లు, వృత్తి మేస్త్రి, నివాసం యమజల్ గ్రామం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా,అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నాడు.నిందితుడి వద్ద నుంచి పోలీసులు 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాలను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.పార్కింగ్ చేసిన వాహనాలపై యజమానులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మీర్ పేట్ పోలీసులు ప్రజలకు సూచించారు. ఈ అరెస్టుతో ద్విచక్ర వాహనాల చోరీలపై కొంత మేరకు నియంత్రణ సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

## బడంగ్‌పేట్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బదిలీ కోరుతూ ప్రత్యేక వినతి - మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాఘవేంద్ర రెడ్డి

బాలాపూర్,మేజర్ న్యూస్(డిసెంబర్ 28): బడంగ్ పేట్ సర్కిల్ డి సి త్రిలేశ్వర్ రావు ను తొలగించాలని కోరుతూ ఏఐసీసీ కోఆర్డినేటర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కే ఎల్ ఆర్ కు వినతి అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కే ఎల్ ఆర్) ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాఘవేంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై చర్చించారు.ముఖ్యంగా బడంగ్‌పేట్ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశాలను కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో బడంగ్‌పేట్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ (డీసీ)గా విధులు నిర్వహిస్తున్న త్రిలేశ్వర్ రావు ని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని కోరుతూ రాఘవేంద్ర రెడ్డి ప్రత్యేక వినతి పత్రాన్ని సమర్పించారు. డీసీ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనిందని, పాలనలో మార్పు అవసరమని ఆయన వివరించారు.ఈ వినతిపై స్పందించిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, విషయాన్ని గంభీరంగా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి, త్రిలేశ్వర్ రావు ని ఆ బాధ్యతల నుంచి బదిలీ చేయించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అవసరమైతే మరింత దృఢంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా మీర్ పేట్‌లో కాంగ్రెస్ పార్టీ నిరసన

-గాంధీ విగ్రహం వద్ద ఆందోళన -మహాత్మా గాంధీ పేరును తొలగించడం గ్రామీణ భారతానికి అవమానం

-రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 28):ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మీర్ పేట్ లోని చందన చెరువు కట్టపై ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆందోళనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పనిదినాల్లో కోతలు విధించడం, గ్రామీణ ఉపాధి హక్కును బలహీనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు రాజకీయ ద్వేషంతో గాంధీ పేరు తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్యగా విమర్శించారు.యూపీఏ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు స్థిరమైన జీవనాధారం లభించిందని తెలిపారు.ఈ రోజు మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే గ్రామీణ భారతానికే అవమానమని, ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలను ఉధృతం చేస్తుందని చల్లా నరసింహారెడ్డి హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీ రెడ్డి, మీర్ పేట్ పార్టీ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, శ్రీశైలం, కర్మాన్ఘాట్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, బర్రె రాజకుమార్, మీర్ పేట్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ, బడంగ్పేట్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అమృత, జిల్లా మహిళా నాయకులు అరుణ, పద్మారెడ్డి, గంగమ్మ , బంజారా భారత్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ నాయక్, బంజారా భారత్ జాతీయ చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్, ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ భవనానాయక్, మీర్ పేట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, పరశురాం, మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, సైదులు, కుతాడి సుధాకర్, శ్యామ్, మన్నెం, సోషల్ మీడియా నాయకుడు సిద్దేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమం గ్రామీణ పేదల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను చాటుతూ ఉత్సాహంగా, క్రమబద్ధంగా కొనసాగింది.

### నాదర్‌గుల్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్

-యువత పార్టీ బలోపేతానికి ముందుకు రావాలని పిలుపు




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28): శంషాబాద్ జోన్, జీహెచ్ఎంసీ డివిజన్–57 పరిధిలోని నాదర్‌గుల్‌లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశ చరిత్రలో త్యాగాలకు ప్రతీకగా, పేదల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమై, నినాదాలతో నాదర్‌గుల్ ప్రాంతం కాంగ్రెస్ మాయమైంది.ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, యువత కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ నిలబడిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో యువతరం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన రాకతో కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది.

ఈ కార్యక్రమంలో హనుమంత్, బంగారు అశోక్, పెత్తుల ఆనంద్ రెడ్డి, రజినీకాంత్ యాదవ్, సాయి యాదవ్, పుట్టగల జగన్, బండి సామయ్య, దండు వెంకటేష్, సోషల్ మీడియా ఇంచార్జి వెంకటేష్ గౌడ్, మర్రి లింగా రెడ్డి, యాతం కుమార్, బంగారు మురళి, బంగారు శంకర్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాదర్‌గుల్‌లో ఉత్సాహభరితంగా, పార్టీ శ్రేణుల్లో ఐక్యతను చాటుతూ ఘనంగా ముగిశాయి.

## రాఘవేంద్ర కాలనీలో పర్యటించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

-కాలనీవాసుల సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

-రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి హామీ..




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ రాఘవేంద్ర కాలనీలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆదివారం మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రత్యేకంగా రోడ్ల దుస్థితి, డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, స్ట్రీట్ లైట్ల పని చేయకపోవడం, విద్యుత్ స్తంభాల సమస్యలు, వీధి కుక్కల బెడద వంటి సమస్యలను కాలనీవాసులు వివరించారు. ఎమ్మెల్యే ఆయా ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, రాఘవేంద్ర కాలనీలోని సమస్యల పరిష్కారానికి దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి, వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలే తమ ప్రాధాన్యత అని, మౌలిక వసతుల అభివృద్ధికి ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పి. సత్యనారాయణ రెడ్డి, జానారెడ్డి, మాజీ కాంటెస్ట్ కార్పొరేటర్ గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, రవీందర్, ప్రసాద్, శ్రీధర్, మాజీ కార్పొరేటర్ సూర్ణ గంటి, అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, భీమిడి జంగారెడ్డి, పెద్దబావి మహేంద్ర రెడ్డి, నందినేని నరేందర్ రెడ్డి, కర్రే బల్వంత్, పుట్టగళ్ల సంతోష్, చిత్రం సాయి, గీత తదితరులు పాల్గొన్నారు.

## 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం







దోమ, మేజర్ న్యూస్(డిసెంబర్ 28)ః దోమ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దోమ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా తెలంగాణఎ ఐ సి సి అధ్యక్షుడు మహేష్ గౌడ్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపు మేరకు.. కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరు లేకుండా యం.జి. ఎన్. ఆర్. ఇ. జి. యస్. ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా గాంధి చిత్ర పాటలతో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది..పేద మధ్యతరగతి వారికి అన్నము పెట్టె పథకాన్ని రద్దు చేసే ఆలోచన ను,బడ్జెట్ లో నిధుల కోత.. పేరు మార్పును తక్షణమే విరమిపచేయలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ శివకుమార్ రెడ్డి, బాచుపల్లి సర్పంచ్ టీ.అనంతయ్య, శివ రెడ్డి పల్లి సర్పంచ్ గుడాటి లక్ష్మమ్మ,శ్రీకాంత్ రెడ్డి, లింగన్ పల్లి సర్పంచ్ ఎర్రోళ్ల గోపాల్, యాదవ రెడ్డి, శాంత్ కుమార్, ప్రభాకర్ రెడ్డి,దోమ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన నూతనంగా ఏర్పడిన సర్పంచులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

### చెల్లాపూర్ గ్రామా అభివృద్ధి కి సేవకుడి గా సేవ చేస్తా : సర్పంచ్ రోజా రమేష్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 28)ః మండలంలోని చెల్లాపూర్ గ్రామం లో నెలకొన్న సమస్యల పరిష్కారనికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ రోజా రమేష్ అన్నారు. ఆదివారం తొమ్మిదవ వార్డ్ లో పంచాయతీ సిబ్బంది తో పారిశుద్ధ పనులు చేయించారు. ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేయాలని చెత్తా చెదారం నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు.అదేవిదంగా నెల రోజుల్లో అండర్ డ్రైనేజీ వేసి రోడ్డుమీద మురుగు నీరు పారకుండా ఉంచుతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చల్లాపూర్ గ్రామాన్ని దౌల్తాబాద్ మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ మెంబెర్ సుంకరి శ్రీనివాస్ కోలుముల రాజు.వీ. బ్రహ్మానందం.కోస్గి రమేష్ పాల్గొన్నారు.

## అల్మాస్ గూడలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):భారత జాతీయ కాంగ్రెస్ ఐ ఎన్ సీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అల్మాస్‌గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పక్కన ఉన్న సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు.అనంతరం పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బంగారు సత్యనారాయణ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలను గ్రామ స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు సత్యనారాయణ, నవారు మల్లా రెడ్డి, నవారు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్, మల్గారి శ్రీకాంత్ రెడ్డి, వంశీ, లక్ష్మయ్య గౌడ్, వెంకట్, శ్రీనుచారి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నినాదాలతో అల్మాస్‌గూడ గ్రామం కాంగ్రెస్ మయంగా మారింది.దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అల్మాస్‌గూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా, ఐక్యతను చాటుతూ విజయవంతంగా ముగిశాయి.